సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 12 । నవంబర్ । 2023



న్యూస్‌రీల్

దీపావళి శుభాకాంక్షలు

సాక్షి, పాడేరు: జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో పాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హిందువులు దీపావళిని అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. దీపావళి పండగ జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్పీ తుహిన్‌సిన్హా, జేసీ శివశ్రీనివాస్, పాడేరు.రంపచోడవరం ఐటీడీఏ పీవోలు అభిషేక్, సూరజ్ గనోరే, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్యేలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

కార్తీక మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి, భక్తులు

సాక్షి,పాడేరు: స్థానిక ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే కార్తీక మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కోరారు. కార్తీక మాసోత్సవాల ప్రచార పోస్టర్‌ను భక్తులతో కలిసి శనివారం ఆమె ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సుబ్బారావు, రమాదేవి దంపతులతో పాటు రామంపంతులు, వైస్ ఎంపీపీ శివకుమార్, వర్తక సంఘం, ఆలయ కమిటీ ప్రతినిధులు అనిల్‌కుమార్, ఉడా త్రినాథ్, ఉప్పల వెంకటరత్నం, బుద్ధు ముకుందరావు, వేంగడ బలరామ్ మజ్జి, కొట్టగుల్లి రామారావు, పలాసి బాలన్న, రాజబాబు, సిద్దనాతి కొండలరావు, బొజ్జ త్రినాథ్, శివరాత్రి శ్రీనివాసరావు, హెచ్‌ఎం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

90 బాణసంచా దుకాణాలకు అనుమతి

- జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి లక్ష్మణసాయి



పాడేరు రూరల్ : దీపావళి పండగ సందర్భంగా బాణసంచా అమ్మకాలకు జిల్లాలో 90 దుకాణాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి లక్ష్మణసాయి తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దుకాణాల మధ్య మూడు మీటర్ల దూరం ఉండలని, ప్రతీ దుకాణం వద్ద డ్రమ్ములతో నీరు, బకెట్లతో ఇసుక అందుబాటులో ఉంచాలని దుకాణదారులను ఆదేశించినట్టు చెప్పారు. దుకాణాల వద్ద నో స్మోకింగ్ బోర్డులు ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

భార్యను హతమార్చిన భర్త అరెస్టు



నిందితుడు సత్తిబాబుతో పోలీసులు

కొయ్యూరు: మద్యం తాగొద్దని వారించిన భార్య లక్ష్మిని తలపై కొట్టి చంపిన భర్త కొర్రా సత్తిబాబును శనివారం అరెస్టు చేశామని సీఐ స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు తెలిపారు. డౌనూరుకు చెందిన మృతురాలి తల్లి సీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

వ్యాపారుల దోపిడీకి చెక్

గిరిజన సహకార సంస్థ సేవలను మరింత విస్తరిస్తోంది. ఇప్పటి వరకు గిరిజనుల నుంచి అటవీ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేస్తున్న జీసీసీ ఇప్పుడు వారపు సంతల్లో స్టాళ్లు ఏర్పాటు చేసి నిత్యావసర, కిరాణ సామగ్రి అమ్మకాలు చేపట్టి వ్యాపారుల దోపిడీకి చెక్ పెట్టింది. నకిలీల బారిన పడి మోసపోకుండా నాణ్యమైన వస్తువులను విక్రయిస్తూ గిరిజనులకు మరింత చేరువవుతోంది.

- వారపు సంతల్లో జీసీసీ రిటైల్ స్టాళ్లు
- నిత్యావసర సరుకుల అమ్మకాలు
- గిరిజనులకు తప్పిన నకిలీల బెడద



పాడేరు వారపు సంతలో జీసీసీ ఏర్పాటుచేసిన రిటైల్ అమ్మకాల స్టాల్

సాక్షి,పాడేరు: అగ్గిపెట్టె నుంచి ఇతర నిత్యావసరాలు, కిరాణాను గిరిజనులు వారపుసంతల్లోనే కొనుగోలు చేస్తారు. ప్రతివారం దగ్గరలోని వారపు సంతలకు వ్యవసాయ, అటవీ ఉత్పత్తుల విక్రయించి వచ్చే ఆదాయంతో తమ ఇంటి అవసరాలకు గాను వారానికి సరిపడే సామగ్రిని కొనుగోలు చేస్తుంటారు. దీంతో వారపు సంతలే గిరిజనులకు షాపింగ్ మాల్స్‌గా గుర్తింపు పొందాయి.

అక్రమాలకు అడ్డుకట్ట

గిరిజనుల అమాయకత్వాన్ని అసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు వారు సంతల్లో అక్రమాలకు పాల్పడుతున్నారు. అధిక ధరలకు విక్రయించడంతో పాటు, కొన్ని సామాన్లలో నాణ్యతను పక్కన బెట్టి చాలావరకు నాసిరకం సరకులు అమ్ముతుంటారు. జీసీసీ వారపు సంతల్లో విక్రయాలు చేపట్టడం వల్ల వ్యాపారుల అక్రమాలకు చెక్ పడనుంది.

తక్కువ ధరలకే అమ్మకం: జీసీసీ రెండు వారాల నుంచి వారపుసంతల్లో రిటైల్ కిరాణా దుకాణాలను నిర్వహిస్తోంది. మార్కెట్‌లో నిత్యావసర, కిరాణా, ఆయిల్ సామగ్రి ధరల హెచ్చుతగ్గులను ప్రతి రోజు బేరీజు వేసుకుని జీసీసీ సిబ్బంది సరసమైన ధరలకు అమ్ముతున్నారు. దీంతో గిరిజనులు కూడా నాణ్యమైన సరకులును పొందుతున్నారు.

ధరల్లో ఎంతో వ్యత్యాసం

పాడేరు మండలం గుత్తులపుట్టు సంతలో గురువారం ఫ్రీడమ్ ఆయిల్ కిలో రూ.130కు వ్యాపారులు విక్రయించగా, జీసీసీ రిటైల్ మార్ట్‌లో మాత్రం రూ.120కు అమ్మింది. వంటనూనె ధర తగ్గడంతో శుక్రవారం పాడేరు వారపు సంతలో జీసీసీ ఫ్రీడమ్ ఆయిల్ కిలో రూ.116కు విక్రయించింది. వ్యాపారులు మాత్రం ధర తగ్గించకుండా కిలో ఆయిల్‌ను రూ.125 నుంచి రూ.130కు విక్రయించారు. ఇదే విధంగా ధరల వ్యత్యాసం మిగతా సరకుల్లోను ఉంది. జీసీసీ లాభాపేక్ష లేకుండా విక్రయించడంతో గిరిజనుల నుంచి మంచి ఆదరణ నెలకొంది.

పాడేరు డివిజన్‌లో..: పాడేరు డివిజన్‌లో పాడేరు, అరకు, హుకుంపేట, జి.మాడుగుల, అన్నవరం, చింతపల్లి, ఆర్‌వీనగర్, తాజంగి, సీలేరు, ధారకొండ, సప్పర్ల, గుత్తులపుట్టు, పెదబయలు, మద్దిగరువు, ముంచంగిపుట్టు, రూడకోట, గోమంగి, బూసిపుట్టు, కించుమండ, సుంకరమెట్ట, డముకు, కాశీపట్నం వారపు సంతలు ఉన్నాయి. వీటిలో గిరిజన సహకార సంస్థ కిరాణా సరకులతో స్టాళ్లు ఏర్పాటు చేసింది.

నాణ్యమైన సేవలు లక్ష్యం



వారపుసంతల్లోను రిటైల్ కిరాణా దుకాణాలను ఏర్పాటు చేస్తున్నాం. సంతలకు వచ్చే గిరిజనులకు నాణ్యమైన నిత్యావసర, కిరాణా సామగ్రిని వ్యాపారుల కన్నా తక్కువ ధరకే విక్రయిస్తున్నాం. వారపు సంతల్లో అమ్మకాలు చేపట్టడం వల్ల గిరిజనులు వ్యాపారుల బారిన పడి మోసపోకుండా ఉపయోగపడుతున్నాయి.

– డి.సింహాచలం, జీసీసీ డీఎం, పాడేరు డివిజన్



• హ్యాపీ దీపావళి

చిటపటలాడే సీమ టపాకాయలు.. వెలుగులు చిమ్మే విష్ణు చక్రాలు.. ముఖంలోకి వెలుగులు తెచ్చే మతాబులు.. కొంటెగా కాళ్ల కింది కొచ్చి కితకితలు పెట్టే భూచక్రాలు.. కొత్త దుస్తుల మెరుపులు.. మిఠాయిల రుచులు.. పిల్లలు పెద్దలుగా... పెద్దలు పిల్లలుగా మారి చేసుకునే వేయి దీపాల వెలుగుల పండగ దీపావళి..

అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

సాక్షి, పాడేరు: భారతదేశ మొదటి విద్యా శాఖమంత్రి దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని శనివారం మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ సుమిత్ కుమార్, ముస్లిం మత పెద్దలంతా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ విద్యావ్యవస్థలో అనేక మార్పులు చేపట్టిన ఆయన విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ముస్లిం మత పెద్దలు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో అంబేద్కర్, మైనారిటీ సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.ఎ.రహీమ్, ఏవో వీఎస్‌ఎన్ శర్మ, డీపీవో జయప్రకాష్,అరకులోయ మసీదు అధ్యక్షుడు గులాం హైదర్ అలీ, పద్మాపురం వార్డు సభ్యుడు షేక్ యాసీన్, అబ్దుల్ రెహమాన్, హఫీజ్ మహ్మద్‌సాహెబ్ పాల్గొన్నారు.



మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్



కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు

పోరాటంతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

రాజవొమ్మంగి: దశాబ్దాల కాలంగా యూటీఎఫ్ చేస్తున్న పోరాటాల వల్ల సమస్యలు పరిష్కరించుకోగలిగామని ఎమ్మెల్సీ (పీడీఎఫ్) ఐ. వెంకటేశ్వర్రావు అన్నారు. శనివారం స్థానిక శ్రీఅల్లూరి సీతారామరాజు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛను సమస్య పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు మాట్లాడుతూ గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, భరతనాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామంలో డప్పువాయిద్యాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దివంగత కోడూరి నారాయణరావు, దాచూరి రామిరెడ్డి, వత్సవాయ సూర్యనారాయణరాజు, చెన్నుపాటి లక్ష్మయ్య, మైనేని వెంకటరత్నం, అప్పారి వెంకటస్వామి, నాగాటి నారాయణ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కేఎస్‌ఎస్. ప్రసాద్, స్థానిక ఎంఈఓలు తాతబ్బాయిదొర, సూరారెడ్డి, హెచ్‌ఎం గోపాలకృష్ణ, సభ్యులు పైడిమల్లు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వంజంగికి పర్యాటకుల తాకిడి



వంజంగి హిల్స్‌లో ప్రకృతి అందాలను వీక్షిస్తున్న పర్యాటకులు

సాక్షి,పాడేరు: వరుస సెలవులతో మన్యానికి పర్యాటకుల తాకిడి పెరిగింది. శనివారం పాడేరు మండలం వంజంగి హిల్స్ ప్రాంతానికి పర్యాటకులు భారీగా తరలివచ్చారు.సూర్యోదయం ప్రకృతి అందాలతో పాటు శిఖరాల్లోని మేఘాలు,పొగమంచు అందాలను తిలకించారు.

గవర్నర్ పర్యటనను విజయవంతం చేయండి

ఐటీడీఏ పీవో అభిషేక్

పాడేరు రూరల్ : అరకులో ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటనను విజయవంతం చేయాలని ఐటీడీఏ పీవో వి. అభిషేక్ సూచించారు. శనివారం సాయంత్రం సంబంధిత శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. బిర్సాముండా జయంతి ఉత్సవాల్లో భాగంగా జన జాతీయ గౌరవ దినోత్సవ్, వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాలను స్థానికంగా గవర్నర్, జార్ఖండ్ నుంచి ప్రధాన మంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారన్నారు. అరకువేలి మండలం పెదలబుడు వద్ద హెలీప్యాడ్, క్రీడా పాఠశాల మైదానంలో సభా వేదిక ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీడీవీకే, జీసీసీ, సికిల్‌సెల్ ఎనీమియా ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేయాలని సూచించారు. వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర వాహనాలను గవర్నర్ జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు. లబ్ధిదారులకు ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలతో పాటు, ఉజ్వల పథకంలో గ్యాస్ కనెక్షన్లను ఆయన అందజేస్తారని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధానమంత్రి వర్చువల్ కార్యక్రమానికి సాంకేతికంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్నివాల్ ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్సులో ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ అధికారులు, అరకు తహసీల్దార్, మ్యూజియం క్యూరేటర్, డీపీఆర్వో పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెట్‌కు హాస్టల్ బియ్యం

- ఆటోలో తరలిస్తుండగా జారిపడిన బస్తా
- పట్టుకున్న స్థానికులు
- దర్యాప్తు చేపట్టిన ఆర్ఐ హరి



స్థానికులు పట్టుకున్న హాస్టల్ బియ్యం

డుంబ్రిగుడ: హాస్టల్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుండగా గుట్టురట్టయింది. ఆటోలో తరలిస్తుండగా బస్తా జారిపడటంతో వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి. మూడు రోజులు సెలవు కావడంతో స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన చాలా మంది విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారు. ఇదే అదనుగా భావించిన వర్కర్లు శనివారం ఉదయం ప్రైవేట్ ఆటోలో నాలుగు బస్తాల బియ్యాన్ని తీసుకుని మార్కెట్‌కు బయలుదేరారు. కొంతదూరం వెళ్లిన తరువాత అరకు–పాడేరు ప్రధాన రోడ్డులో బియ్యం బస్తా జారిపడింది. వెంటనే గుర్తించిన స్థానికులు ఈ విషయాన్ని ఆర్ఐ హరికి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు వీఆర్‌ఏ బాలయ్యకు బియ్యం బస్తాను అప్పగించారు. బియ్యం తరలింపుపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తామని స్థానికులకు ఆర్ఐ తెలిపారు. దీనిపై హాస్టల్ వార్డెన్‌ను వివరణ కోరగా దీపావళి పండుగ నిమిత్తం హాస్టల్ వర్కర్లకు నాలుగు బస్తాలు ఇచ్చినట్టు చెప్పారు.

చలిగాలుల విజృంభణ

- మన్యంలో కొనసాగుతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు



పాడేరులో చలితో మంటను ఆశ్రయించిన మహిళలు

సాక్షి,పాడేరు: జిల్లాలో చలిగాలులు విజృంభిస్తున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 13.5 డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరులో 14డిగ్రీలు, అరకులోయలో 14.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు శనివారం నమోదయ్యాయి. పాడేరులో పొగమంచు తక్కువగా కురిసినప్పటికీ అరకులోయ, చింతపల్లి ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా కురిసింది. సాయంత్రం నుంచి చలిగాలుల తీవ్రత నుంచి ప్రజలు మంటల కాగుతూ ఉపశమనం పొందారు.

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో..

గ్రూప్–1, 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

- నవంబర్ 19వ తేదీన విశాఖపట్నంలో సదస్సు
- గెస్ట్ స్పీకర్‌గా సివిల్స్ విజేత బాలలత
- లక్ష్యం: గ్రామీణ, పట్టణ విద్యార్థులకు గ్రూప్–1,2 పరీక్షలపై అవగాహన కల్పించడం

సాక్షి ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్–1,2 ఉద్యోగాల భర్తీకి త్వరలోనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ, పట్టణ విద్యార్థులను గ్రూప్–1,2 స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో.. సాక్షిఎడ్యుకేషన్.కామ్(www.sakshieducation.com)ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులను నిర్వహించనుంది. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీపరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షిఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికి తెల్సిందే.

గెస్ట్ స్పీకర్‌గా బాలలత : ఎంతో మందిని పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దుతున్న సివిల్స్ టాపర్ బాలలత గ్రూప్1, గ్రూప్ 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సుకు గెస్ట్ స్పీకర్‌గా హాజరుకానున్నారు. ఆమె గ్రూప్1, 2 పరీక్షలపై అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 8977625795 ఫోన్ నెంబర్‌కు తమ పేరు, ఫోన్ నెంబర్, జిల్లా వివరాలను వాట్సప్‌లో పంపగలరు.

ముఖ్య సమాచారం:

అవగాహన సదస్సు తేదీ:
నవంబర్ 19, 2023(ఆదివారం)


వేదిక:
డా. బి.ఆర్.అంబేద్కర్ భవన్, రీజనల్ కంటి ఆస్పత్రి ఎదురుగా, రామా టాకీస్ దగ్గర, శ్రీనగర్, విశాఖపట్నం.

సమయం:
ఉదయం 09.30 నుంచి 12.30 వరకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ : 8977625795

బుట్ట రూ.130

- పోటీపడి బంతిపూల కొనుగోళ్లు



వ్యాపారులు కొనుగోలు చేసిన బంతి పూలు

సాక్షి,పాడేరు: దీపావళి పండగ నేపథ్యంలో శనివారం పాడేరు మార్కెట్‌లో పూల వ్యాపారం భారీగా జరిగింది. వ్యాపారులు పోటీపడి కొనుగోలు చేసారు. ఉదయం బుట్ట పూలు రూ.80నుంచి రూ.100ధర లభించగా సాయంత్రం రూ.130కు పెరిగింది. ఇక్కడ కొనుగోలు చేసిన బంతి పూలను రాజమండ్రి, విజయవాడ, విశాఖతోపాటు తెలంగాణ రాష్ట్రానికి వ్యాపారులు తరలించారు.



బుట్టలతో తీసుకువచ్చిన బంతి పూలు



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అల్లూరి సీతారామరాజు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 85209 24191 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాడేరు	రూ. 1,600/-
అరకు వాలీ	రూ. 1,600/-
రంపచోడవరం	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

12-11-2023
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

వారపు సంతల్లో నయా ట్రెండ్

- అమ్మకానికి కార్లు



రాజవొమ్మంగి వారపు సంతలో కార్లు

రాజవొమ్మంగి: గిరిజనులకు అవసరమయ్యే నిత్యావసర సరకులు విక్రయించేందుకు మన్య ప్రాంతంలో వారం వారం ఏర్పాటయ్యే సంతల్లో ఇప్పుడు రూ.2 లక్షలు, రూ.3 లక్షల విలువైన కార్లు కూడా అమ్మకానికి పెడుతున్నారు. పూర్తి నగదు లేకపోయినా వాయిదా పద్ధతుల్లో కూడా ఇస్తామంటూ విస్తృత ప్రచారం చేస్తున్నారు.

నేడు సింహగిరిపై నరకాసురవధ

- సాయంత్రం 6 గంటల వరకే అప్పన్న దర్శనాలు

సింహాచలం: నరక చతుర్దశి, దీపావళి పురస్కరించుకుని ఆదివారం సింహగిరిపై నరకాసుర వధ ఉత్సవం ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం వైదిక, అధికారులు ఏర్పాట్లు చేశారు. రాత్రి ఆరాధన అనంతరం ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. నరకాసురుడి విగ్రహాన్ని ఓ పల్లకీలో, శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను మరొక పల్లకీలో అధిష్టింపజేసి.. సింహగిరి మాడవీధిలో ఎదురెదురుగా ఉంచి నరకాసుర వధ ఉత్సవం నిర్వహిస్తారు. యుద్ధ సన్నివేశాలు, నరకాసురవధ ఘట్ట విన్నపం, పూజలు జరుపుతారు. పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. ఈ సందర్భంగా నేటి సాయంత్రం 6 గంటల వరకే స్వామి దర్శనాలు భక్తులకు లభిస్తాయని దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాస మూర్తి వెల్లడించారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం



కోడెలిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



కోడెలిలో వరి నూర్పులో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్గుణ

హుకుంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతీ ఇంటా సంక్షేమ పథకాల పంట అని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. పల్లె నిద్ర, పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా గూడ గ్రామంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన శుక్రవారం రాత్రి బస చేశారు. అనంతరం వేకువ జామునే కోడేలి, గొచ్చురి, మఠం గ్రామాల్లో చలిని సైతం లెక్కచేయకుండా పర్యటించారు. ఇంటింటా వెళ్లి అయ్యా, అమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు. వారికి అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. కోడేలి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్రానికి జగన్ పాలన ఆవశ్యకతను గ్రామస్తులకు వివరించారు. బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. గ్రామ సమీపంలోని గిరిజన రైతులు సాగు చేసిన పంటలో వరి నూర్పులు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు శామ్యూల్, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు దిలీప్‌కుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సింహాచలం, జెసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ కమిటీ యార్డ్ వైస్ చైర్మన్ కొండలరావు, వైస్ ఎంపీపీ ప్రియాంక, నాయకులు కోటిబాబు, సింహాచలం, రాజారావు, జయరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు నిర్మూలనకు చర్యలు

- పాడేరు ఏఎస్పీ ధీరజ్
- పెదబయలు పోలీసు స్టేషన్ తనిఖీ



పెదబయలు పోలీసుస్టేషన్ పరిశీలిస్తున్న పాడేరు ఏఎస్పీ ధీరజ్

పెదబయలు: జిల్లాలో గంజాయి సాగు నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని పాడేరు ఏఎస్పీ కె. ధీరజ్ అన్నారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా వల్ల కలిగే అనర్థాలపై గిరిజనులకు అవగాహన కల్పించి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణపై కూడా దృష్టి సారించామన్నారు. దీనిలో భాగంగా వాహన డ్రైవర్లు, యజమానులకు ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో సమస్యలు పోలీసుశాఖ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జి. మాడుగుల సీఐ సత్యనారాయణ, ఎస్ఐ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

- రంపచోడవరం డీఎఫ్‌వో నరేంద్రియన్
- బాణాలు, విల్లంబులు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న విల్లంబులు, బాణాలతో డీఎఫ్‌వో నరేంద్రియన్, సిబ్బంది

మారేడుమిల్లి : అడవిలో స్వేచ్ఛగా తిరిగే వన్యప్రాణులను వేటాడినా, వాటి మాంసాన్ని రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని రంపచోడవరం డీఎఫ్‌వో నరేంద్రియన్ హెచ్చరించారు. గత నెల ఆరోవ తేదీన స్థానిక చీకటి గొప్పు సమీపంలో వేటగాళ్ల దాడిలో గాయపడిన గొర్ర గేదె మృతి చెందిన నేపథ్యంలో అటవీ అధికారులను డీఎఫ్‌వో అప్రమత్తం చేశారు. దీనిలో భాగంగా మారేడుమిల్లి రేంజ్ అధికారి అజాత్ ఆధ్వర్యంలో మారేడుమిల్లి, రంపచోడవరం అటవీశాఖ సిబ్బంది మారేడుమిల్లి పరిసర గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో విల్లంబులు, బాణాలను స్వాధీనం చేసుకున్నారు. నాటు తుపాకీలు కలిగి ఉంటే స్వచ్ఛందంగా వచ్చి అటవీశాఖ సిబ్బందికి అప్పగించాలని డీఎఫ్‌వో కోరారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

సొమ్మసిల్లి పడి పశువుల కాపరి మృతి



లక్ష్మయ్య(ఫైల్)

రాజవొమ్మంగి: పశువులకు మేతకు తీసుకొని వెళ్లిన మండలంలోని లాగరాయి గ్రామానికి చెందిన పేద రైతు కొమ్మోజు లక్ష్మయ్య (61) సొమ్మసిల్లి పడిపోయి మరణించాడు. గ్రామస్తుల కథనం ప్రకారం లక్ష్మయ్య కుటుంబం గ్రామానికి దూరంలో వ్యవసాయ పనులు చేసుకొంటు నివస్తోంది. రెండు రోజుల క్రితం లక్ష్మయ్య పశువులను సమీప అడవికి మేతకు తీసుకొని వెళ్లాడు. పశువులు ఇంటికి వచ్చినా లక్ష్మయ్య జాడ లేకపోవడంతో అతని కోసం కుటుంబసభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. కాగా శనివారం సాయంకాలం లక్ష్మయ్య ఓ చెట్టు కింద పొదల్లో కొన ఊపిరితో కనిపించాడు. అతనిని వెంటనే ఇంటికి తీసుకొని వెళ్లి సమర్యలు చేస్తుండగా చివరికి మరణించినట్టు కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

బైక్‌పై నుంచి పడి యువకుడి మృతి

పాయకరావుపేట : అతివేగంగా మోటారు బైక్ నడుపుతూ బైక్‌పై నుంచి పడిపోయి యువకుడు మృతి చెందినట్టు ఎస్ఐ బి.జోగారావు తెలిపారు. తుని అంబాజీ పేటకు చెందిన తిర్యాదుల దావీదు (22) తన స్నేహితునితో కలిసి శుక్రవారం సాయంత్రం రాజవరం గ్రామ సమీపాన గల సముద్రం ఒడ్డుకు వెళ్లి అక్కడ కొంత సేపు గడిపి తిరిగి తుని వెళ్లిపోతున్నారు. మార్గమధ్యలో శ్రీరాంపురం వద్ద వారు ప్రయాణిస్తున్న మోటారు సైకిల్ అదుపుతప్పి పడిపోయింది. దీంతో తిర్యాదుల దావీదుకు బలమైన గాయాలు తగలడంతో మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు. మృతుడి తండ్రి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బి.జోగారావు తెలిపారు.

పర్యాటక కార్మికుల సమ్మె ప్రారంభం



అరకు పున్నమి హరిత వేలి రిసార్ట్స్ గేటు ఎదురుగా సమ్మె చేస్తున్న కార్మికులు

అరకులోయ టౌన్/అనంతగిరి: జిల్లాలోని పర్యాటక శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమ్మె శనివారం ఉదయం ప్రారంభమైంది. అరకులోయలోని పున్నమి హరిత వేలి రిసార్ట్‌లో పనిచేస్తున్న 61 మంది కార్మికులు, హరిత మయూరి హిల్ రిసార్ట్‌లో 71 మంది కార్మికులు ఆయా గేట్ల ముందు టెంట్లు వేసి సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ టూరిజం మేన్‌పవర్, కాంట్రాక్ట్, డైలీవేజ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గంగరాజు, వి. బాబూరావు మాట్లాడుతూ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. అరకులోయలోని రెండు యూనిట్లలో 132 మంది, అనంతగిరి హరిత హిల్ రిసార్ట్స్‌లో 47 మంది, టైడా జంగిల్ బెల్స్‌లో 26 మంది, లంబసింగిలో 18 మంది కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికుల సమ్మెతో ఐదు రిసార్టులతోపాటు, బొర్రా గృహలు మూతబడ్డాయి.టూరిజం కార్మికుల జిల్లా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్‌వీ నారాయణరావు, వి.అంజలిరావు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు



పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విశాఖ బాలుర జట్టు



ప్రథమ స్థానంలో నిలిచిన గుంటూరు బాలికల జట్టు

బాలురు, బాలికల విభాగాల్లో విశాఖ, గుంటూరు జట్లు విజేతలు

అరకులోయ టౌన్ : ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కంఠబౌంషుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్-14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో విశాఖపట్నం జట్టు, ద్వితీయస్థానంలో చిత్తూరు జట్టు, తృతీయస్థానంలో శ్రీకాకుళం జట్టు నిలిచింది. బాలికల విభాగంలో ప్రథమస్థానంలో గుంటూరు జట్టు , ద్వితీయ స్థానంలో విశాఖపట్నం జట్టు, తృతీయ స్థానంలో పశ్చిమ గోదావరి జట్టు నిలిచాయి. విజేతలకు ఇన్‌చార్జీ డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు పతకాలు, ధ్రువపత్రాలు, షీల్డులు అందజేశారు. మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 26 జట్లు పాల్గొన్నాయి. విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో చెల్లయ్య, డీఎస్‌డీవో జగన్ మోహన్‌రావు, స్కూల్స్ గేమ్స్ జిల్లా సెక్రటరీ సూరిబాబు, నియోజక ఇన్‌చార్జి సత్యవతి, అసిస్టెంట్ సెక్రటరీ సద్దు, పీడీ, పీఈటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి యం.భూపతిరాజు, కోర్టు ఇన్‌చార్జి కె. అప్పలరాజు, హెచ్‌ఎంలు రవి, మోహన్‌రావు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో లడ్డూ విక్రయాలు

కొమ్మాది: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం లడ్డూలను విక్రయించారు. ఆలయంలో కౌంటర్ల వద్ద 750 గ్రాముల కల్యాణ లడ్డూ రూ.200, 140 నుంచి 170 గ్రాముల బరువు ఉన్న సాధారణ లడ్డూ రూ.50కు విక్రయించినట్లు ఏఈవో జగన్మోహనాచార్యులు తెలిపారు.

వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కేజీబీవీ విద్యార్థినులు, అధికారులు తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న వినియోగదారుల సంఘం పీఆర్వో నానిపాత్రుడు

సాక్షి, పాడేరు: వినియోగదారుల హక్కులు, చట్టాలపై శనివారం స్థానిక కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు జిల్లా వినియోగదారుల సమాఖ్య ప్రతినిధులు అవగాహన కల్పించారు.కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య పీఆర్‌వో లకే నానిపాత్రుడు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వినియోగదారుల హక్కులు, చట్టాలను తెలుసుకోవాలన్నారు. మార్కెట్‌లో కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు పొందాలని, వస్తువుల నాణ్యత లేక పోయిన, మోసాలకు గురైన వినియోగదారుల సంఘానికి అన్ని వర్గాల ప్రజలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారుల హక్కులు, చట్టాలపై విద్యార్థినులు తల్లిదండ్రులు, గ్రామస్తులకు ప్రచారం చేయాలని సూచించారు.అనంతరం విద్యార్థినులకు కరపత్రాలను పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థినులకు అమలుజేస్తున్న మెనూతో పాటు మధ్యాహ్న భోజనం, ఇతర సామగ్రిని విజిలెన్స్ కమిటీ సభ్యులు జవ్వాది పరమేశ్వరి, పాంగి వెంకటరమణలు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఇంటర్ విద్యార్థినులతో కళాశాల స్థాయిలో వినియోగదారుల క్లబ్‌ను ఏర్పాటు చేశారు.ఈ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా చెదల కళ్యాణి, లకే పద్మశ్రీలను ఎంపిక చేశారు. సంఘం న్యాయ సలహాదారుడు సోములు, ప్రతినిధులు పాంగి శివ ప్రసాద్, గుజ్జెలి చంద్రశేఖర్, పీఈటీ ఎం.వెంకటలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్టు

మాడుగుల రూరల్: చీడికాడ మండలం వరహాపురంలో హత్యా యత్నంలో కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పి. రామారావు శనివారం తెలిపారు. ఈ నెల 7న గ్రామానికి చెందిన ఆటో డ్రైవరు యలమంచిలి చిన్నను కొంత మంది సైకిల్ చైను, కర్రతోను, ఇనుపరాడ్లతోను కొట్టి గాయపర్చారని బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు. ఆ మేరకు కేసు నమోదు చేసి, నిందితులు యలమంచిలి అప్పన్న, యలమంచిలి అర్జున, యలమంచిలి గంగరాజులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

కోతుల పట్టివేత



బోనులో బంధించిన కోతులు

అనకాపల్లి టౌన్: మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ ప్రజలకు కోతుల బెడద నుంచి విముక్తి కలిగింది. ఇక్కడ రెండేళ్లుగా కోతులతో ఇబ్బందులు పడుతున్నారు. వీరి బాధలను వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు భీశెట్టి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన శనివారం రాజమహేంద్రవరానికి చెందిన పది మందితో భారీ బోన్లు తీసుకొచ్చి 50 కోతులను బంధించారు. మిగతా వాటి కోసం మరిన్ని బోన్లు ఏర్పాటు చేసి పంచాయతీలో కోతులు లేకుండా చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పట్టుబడిన కోతులను సురక్షితంగా అటవీ ప్రాంతానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

లారీ ఢీకొని తల్లీ కొడుకులకు గాయాలు



ప్రమాదంలో గాయపడిన చిన్నారి

గంగవరం: గంగవరం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీకొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం గంగవరం మండలం ఆముదాల బంద గ్రామానికి చెందిన గ్రామ వలంటీర్ మడకం వరలక్ష్మి తన సోదరుడు కుంజ రవీంద్రతో కలసి బైక్‌పై అడ్డతీగల నుండి తిరిగి వస్తూ గంగవరం సమీపంలో బైక్ ఆపి ఉండగా, వెనుక వైపు నుంచి హైవే పనులకు వినియోగించే కాంక్రీట్ లారీ బలంగా ఢీ కొట్టింది. దీంతో మడకం వరలక్ష్మి (28), ఆమె కొడుకు రేవంత్ (4) రోడ్డు వైపు తుప్పల్లో పడిపోగా వారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వరలక్ష్మికి కుడి కాలు, ఎడమ చెయ్యి విరిగిపోగా కుమారుడు రేవంత్‌కు ఎడమ కాలు విరిగిపోయింది. వారికి పీహెచ్‌సీలో ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం రంప చోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వారికి వైద్య సేవలు అందించి, అక్కడి నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు, గంగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా హైవే పనులకు వినియోగించే భారీ వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతున్నారని, వాటిని నియంత్రించాలని స్థానిక గిరిజన నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

చికిత్స పొందుతూ బాలింత మృతి



బాలింత కావ్యశ్రీ మృతదేహం

చింతూరు: స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలింత మృతిచెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కూనవరం మండలం కూటూరుకు చెందిన సున్నం కావ్యశ్రీ (24) కొద్దిరోజులుగా రక్తహీనతతో బాధపడుతోంది. ఈ క్రమంలో శుక్రవారం ఆమె తీవ్ర అస్వస్థతతకు గురికావడంతో కుటుంబసభ్యులు చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రిలోని ల్యాబ్‌కు తీసుకువెళ్లారు. అదే సమయంలో ఆమె ఆకస్మాత్తుగా కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్టు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పుల్లయ్య తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఆమెకు ఐదు నెలల పాప, ఐదేళ్ల బాబు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

■ Wanted Immediately Vizag City out rate, Semi Development (50% out rate & 50% Flats) Ph : 93951 11133 [V- 671]

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

BUILDING & CONSTRUCTIONS

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. మంచి నీళ్ల బోర్‌వెల్ నుంచి సీలింగ్, పుట్టీ అన్నింటితో కలిపి డోర్ లాక్ చేసి ఇవ్వబడును. మెటీరియల్ కాంట్రాక్ట్, డవలప్‌మెంట్స్ కూడా చేయబడును. ఫోన్ : 97055 85003 [V- 5945]

FLAT FOR SALE

■ North facing 1450 Sft, 3 BHK, G+3 Near Saradapeetam, Chinnamusidiwada. Cont : 96525 53818, 82477 54774 [V- 797446]

■ కేవలం 4 లక్షలు డౌన్ పేమెంట్ చేసి మెగా గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో మీ సొంత ఇంటి కలను నెరవేర్చుకోండి. మీ ఫ్రీ EMI 24 నెలలు పాటు మేమే పే చేస్తాము. 3 లక్షల వరకు PMAY సబ్సిడీ కలదు. ఫోన్ : 70130 99505 [V- 5954]

■ New 3 BHK Flats 1500 Sft East / West Facing for Sale in Madhavadhara VUDA Colony Behind VUDA East Park. Cont : 95027 82988 [V-2209]

■ 1600 Sft, New 3 Bed Room Flat, North facing, Lift, Car Parking at Lawsons Bay Colony, Vizag. Ph : 99492 92699 [V- 5137]

■ వేపగుంట, కృష్ణరాయపురం, 2 B/R 38 లక్షలు ఫ్లాట్ 30 లక్షలకే క్యాష్‌కి ఇవ్వబడును. రెడీగా వున్నది, రోడ్ ఫేసింగ్, వాస్తు లిఫ్ట్,కార్ పార్కింగ్. ఫోన్ : 93939 28803 [V- 5960]

■ 900 Sft. 2 BHK. East, West Facing, Lift, Car parking Masjid Road, Kailasapuram, Visakhapatnam. Ph : 91215 38353 [V- 5953]

■ Yendada 3BHK East, West Facing 1350 sft 5th Floor. 503 & 597. 100% Vasthu Flats Ready for Sale East (72Lakhs), West (70Lakhs) No Brokers, Cont: 90106 95599, 94400 68080. [P-193052]

■ లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925sft వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు. కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్ 9396558800, 9246628802 [G-7780]

■ 1065 Sft, 1125 Sft 2BHK P.M pelour Last bus stop, 1495 Sft Gayatri College, back gate. 9440129192, 9908718999. [C-1263362]

■ వేపగుంట, కృష్ణరాయపురం, 955sft, 2BHK రెడీ టు ఆక్యుపై గృహప్రవేశం, రోడ్ ఫేసింగ్, వాస్తు, లిఫ్ట్, కార్ పార్కింగ్ 9396558800, 9246628802 [G-7781]

■ Premium 4BHK 2900 sft south facing 5 years old flat for sale in CBM Compound Contact: 9849121269 [HA-06796]

www.sakshi.com

LAND FOR SALE

■ ఆనందపురం నీళ్ళకుండీల జంక్షన్ నుండి 2.8 కి.మీ దూరంలో 1.9 ఎకరాల స్థలం అమ్మకం. సెంటు 2,95,000/- మాత్రమే. Negotiable సంప్రదించండి. ఫోన్ : 93562 95717 [V- 797056]

HOUSE FOR SALE

■ Independent 5 BHK Villa for Sale in Gated Community, Panchavati, VUDA Colony, Akkireddypalem, Visakhapatnam. Interiors done. Ph: 9167321001 [HA-12534]

■ 160 చ॥గ॥ (107 చ॥గ॥లో 1st & 2nd ఫ్లోర్ & పెంట్ హౌస్) మిగతాది ఖాళీ స్థలం Rents 22,000/- వస్తుంది. నెల్లిముక్కు స్టేజి ఎదురుగా పెదగంట్యాడ, N/F ఇల్లు అమ్మబడును. ఫోన్ : 90007 79205 [V- 5961]

■ 146 గ॥ (17.5x75) S/F, G+1 నెలకు 28వేలు అద్దె వస్తున్న ఇండివిడ్యువల్ ఇల్లు నర్సింహావిహార్ అపార్ట్‌మెంట్ ఎదురుగా, డాక్టర్స్ కాలనీ, శివాజీపాలెం వద్ద అమ్మకం. ఫోన్ : 92472 78880 [V- 1250]

■ హౌస్ ఫర్ సేల్: సుజాతనగర్, పెందుర్తి (విశాఖపట్నం సిటి)లో పడమర, దక్షిణం రోడ్ ఫేసింగ్‌తో ప్రైమ్‌లోకేషన్, 4 రోడ్ జంక్షన్‌లో కమర్షియల్ బిట్ 330చ॥గజములు గల ఇల్లు అమ్మబడును. సం॥ ✆ 9110542711(w.e), 91778 14567. [O-191647]

PLOT FOR SALE

■ 200 Sq.yds Commercial in Midhilapuri VUDA Colony, 300 yds in P.M.Palem. Seeha Reddy : 98850 32799 [V-780479]

■ VUDA 269 Syds, 39x62, W/F 50 Roads. 330 Syds (43.6x70) W/N/F. 60, 100, Roads. 165 Syds. (43.6x35) W/F. Vepagunta to Gosala. BRTC 200ft Road Facing layout full Development area Nr. BRTC Roads. Ph : 83094 94629, 98851 80930 [V- 2804]

■ VUDA Approved 311 Sq.yds. 40x70 S/F, (33" Road). Clear Title, Kodandarama Layout, Timmapuram, Kapulauppada 500 Mtrs. from Beach Road. Brokers Excuse. Ph : 95915 97984, 85006 54961 [V- 1218279]

■ గాజువాక పరిధిలో NH-16 శ్రీనగర్ నందు 160 చ॥గ॥లు (30x48) ఉత్తరం ఫేసింగ్ కలిగిన 3 ప్లాట్స్ అమ్మబడును. ఓనర్ నెం : 99855 40691 [V- 11311]

■ 7 లక్షలకే 116 గజాలు, GVMC పరిధి 77వ వార్డులో ఇల్లులు మధ్య, దగ్గరలో అన్ని సౌకర్యాలు కలవు. ఫోన్ : 80196 24319 [V- 794499]

■ 20 లక్షలకే ఇళ్ళులు 5 లక్షలకే 100 గజాలు ఇళ్ళ స్థలాలు విశాఖపట్నం సిటీలో ఆరిలోవ, పెందుర్తి, VZM సిటీ సమీపంలో రెడ్డిపల్లి, గజపతినగరం, శ్రీకాకుళం సిటీ సమీపంలో రణస్థలం. ఫోన్ : 78619 79283, 83744 82518 [V- 797003]

■ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో హైవే దగ్గర్లో ఇల్లు మరియు గెస్ట్‌హౌస్ కట్టుటకు వీలుగా 80 ఫీట్ రోడ్డుకు ఆనుకొని కమర్షియల్ ప్లాట్లు కలవు. చ॥గ॥ 6,999/- మాత్రమే. ఫోన్ : 96661 69013 [V- 667]

■ పినగాడికి దగ్గర్లో విలేజ్ ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకునే ఇంటి స్థలం చ॥గ॥ 6500/- లకే & సులభ వాయిదా పద్ధతిలో ఇంటి స్థలం చ॥గ॥ 4500/-లకే. ఫోన్ : 73964 46819 [V- 2585]

■ దువ్వాడ రైల్వేస్టేషన్ దగ్గర, చంద్రసాయి నగర్‌లో (డైరీ లే అవుట్), S/F, 260 చ॥గ॥ల VUDA ప్లాట్ అమ్మకం. ఇళ్ళకు దగ్గర. ✆ 63025 20805 [B-2287]

■ తగరపువలస నుండి వైజాగ్ హైవే దారిలో కుడివైపుకి 1KM దూరంలో 133.33చ.గ. (24x50) ఈస్ట్‌ఫేసింగ్ Vuda approved స్థలము అమ్మకమునకు కలదు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. డైరెక్ట్ పార్టీ మాత్రమే సంప్రదించండి. సెల్: 9949615460 [S-1191184]

SITE FOR SALE

■ P.M.Palem Commerical 233 SQY, Rushikonda 300 Sq.Yds. E/F VUDA Approved Sites for Sale B.N.Reddy : 91825 65294 [V- 11314]

TO - LET

■ 3 BHK 1800 Sft Flat for Rent Near Iskon Temple Sagarnagar Vizag. Contact : 93931 01066 [V-6613]

■ 3 Floors Commercial/ Office Space N/F for Rent at Madhurawada Nr.Highway Each Floor 1600 Sft G.Floor Parking © 9704480549. [C-1263394]

■ TOLET for COMMERCIAL SPACE SECOND FLOOR (1700 Sft) For Banks, offices, Companies, Clinics, Studios etc. PM Palem 80 Feet Road. Contact: 9490708277, 6281660559. [C-777415]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

HOME NEEDS

■ దోమల బారినుండి రక్షణకై Hayan Masquito Screens మా వద్ద గుమ్మాలు, కిటికీలకు అల్యూమినియం ఫ్రేమ్‌తో కూడిన SS Mess లు & ఫైబర్ నెట్ మెస్‌లు చేసి ఇవ్వబడును. ఫోన్ : 89778 88126 [V- 797448]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2231]

■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2242]

Wanted

■ గాజువాకలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు టెలీకాలర్స్ (Female Only) కావలెను. అర్హత : ఇంటర్ / డిగ్రీ కలిగి ఉండవలెను. జీతం : 7వేలు. ఫోన్ : 98485 77745, 96666 94545 [V-794497]

■ Wanted NET / Xerox Operator. Part / Full Time. Attractive Salary. Sai Net, RTC Complex, Dwarakanagar, Vizag-16. Ph : 98482 81659, 90009 20204 [V- 2245]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221911]

■ Required Accountant Knowledge in Tally and MS Office Exp. Min 3 Yrs. Mail ID-nagendrementerprises@gmail.com. Ph : 93984 88247 [V- 797006]

■ సెక్యూరిటీ గార్డులు కావలెను : RTC కాంప్లెక్స్ / జగదాంబ ఏరియాలకు. జీతము : 10,000 - 12,000/- మరియు రిలీవింగ్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతము: 12,000 - 15,000/-. ఇతర సదుపాయాలు కలవు. ఫోన్ : 78158 10026, 81795 52684 [V- 2895]

■ సాయి మొబైల్ సెంటర్ సెల్ పాయింట్‌లో పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. జీతం : 15,000/- డాబాగార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 98483 80275, 80744 47933 [V- 797004]

■ Competitive Aspirant to teach Arithmetic / Pure Maths Reasoning / G.S. / English. Timing: 2:00 - 5:00 PM. Place: L.Kota. Ph: 9246714392 Freshers Can Apply. [V-5957]

■ Wanted Co-Ordinator's to work in a Christian Organization. Salary: 25,000/- ✆ 8618178750 [G-469]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ.18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ : 18K. Ph: 9640468899, 9640258899 [HA-813]

■ MS కంపెనీ నందు టెలికాలర్స్ గా పనిచేయుటకు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్, మేల్/ఫీమేల్ వెంటనే కావలెను. అర్హత: 10th, జీతం: 16,000 నుండి 18,000 వరకు. ఫోన్ : 7416297427, 7032253968 [HA-783]

■ Wanted Pre Primary Teachers Biology Teachers, Computer Teachers, Maths, Physics, Chemistry. Cont: 8977095919 [G-824703]

www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్

లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం